# స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

నేటి తరానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని వక్తలు కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడవాలని సూచించారు. అంబేడ్కర్ జయంతిని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో, స్వచ్ఛంద సంస్థలు ఆదివారం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణగారినవర్గాల అభివృద్ధికి అంబేడ్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.


శ్రీకాకుళం పాతబస్టాండ్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ న్యాయవాదుల సంఘం నాయకులు


రణస్థలం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


శ్రీకాకుళం న్యూకాలనీ: అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న బహుజన టీచర్స్ సంఘ ప్రతినిధులు


శ్రీకాకుళం న్యూకాలనీ: హయాతీనగరంలోని మహాత్మాజ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి, సిబ్బంది


శ్రీకాకుళం: ఆర్ట్స్ కాలేజీలో మజ్జిగ పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ


శ్రీకాకుళం న్యూకాలనీ: పీఆర్‌టీయూ భవన్‌లో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


గార: కొమరవానిపేటలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు


గారమండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో వేడుకలు


శ్రీకాకుళం క్రైమ్: శ్రీకాకుళం అంబేడ్కర్ కూడలిలో రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అంబేడ్కర్ కూడలిలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పిస్తున్న దళిత, బహుజన సంఘ నాయకులు


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బీసీ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన దృశ్యం


శ్రీకాకుళం పాతబస్టాండ్: డీఆర్‌డీఏ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీడీ కిరణ్‌కుమార్


ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురం ఆర్‌జీయూకేటీ క్యాంపస్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది


శ్రీకాకుళం న్యూకాలనీ: బొందిలీపురంలోని రాయివీధిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


జి.సిగడాం: తహసీల్దార్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటాన్నికి పూలమాల వేస్తున్న అధికారులు, సిబ్బంది


ఎచ్చెర్ల: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు


శ్రీకాకుళం రూరల్: బైరివానిపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


శ్రీకాకుళం అర్బన్: ఇందిరా విజ్ఞానభవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి మనోజ్ చౌహాన్ తదితరులు


ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వీసీ రజినీ


ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురంలో రక్తదానం చేస్తున్న యువకుడు

## క్లుప్తంగా

### ఇంటి వద్దకే ఓటు

జి.సిగడాం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 85 ఏళ్ల వృద్ధులకు పైబడినవారికి, మంచాలకు పరిమితమైన దివ్యాంగులకు ఇంటి వద్దకే ఓటు ఇవ్వడం జరుగుతుంది మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉమామహేశ్వరరావు వెల్లడించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఎన్నికల నియామవళిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.

### ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు


అయ్యప్పకి పూజలు చేస్తున్న దృశ్యం

గార: హరిహర సుత అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు శ్రీకూర్మం పంచాయతీ అయ్యవారిపేట గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వాములు చింతు శ్రీనివాసరావు, పోలాకి ఎరుకునాయుడు, తంగుడు కూర్మారావు, ట్రాఫిక్ జామ్ శ్రీను, శబరిమల అయ్యప్ప సేవా సమాజం కన్వీనర్ శ్రీరంగం మధుసూదన గురుస్వాములు, కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో సామూహిక అఖండ దీపారాధన, కలశ పూజ, కుంకుమార్చనలు నిర్వహించి, మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు.

### 6 ద్విచక్ర వాహనాల స్వాధీనం

జి.సిగడాం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని రాజాం–శ్రీకాకుళం ప్రధాన రహదారి మెట్టవలస కూడలి వద్ద ఎస్ఐ మధుసూదనరావు ఆధ్వర్యంలో ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు. రికార్డులు లేని 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనుమానం వచ్చిన ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు.

### ఫ్లాగ్‌మార్చ్


ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

జి.సిగడాం: మండలంలోని మెట్టవలస గ్రామంలో రణస్థలం సీఐ రామచందరరావు, స్థానిక ఎస్ఐ మధుసూదనరావు ఆధ్వర్యంలో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కేంద్ర బలగాలతో అన్ని వీధుల్లోనూ పర్యటించారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ప్రశాంతంగా ఓట్లు వేసేందుకు వీలుగా ముందుస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

### అభివృద్ధికి పట్టంకట్టాలి

● మంత్రి ధర్మాన ప్రసాదరావు


మంత్రి ధర్మానకు గజమాల వేస్తున్న చిన్నారి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేసి పట్టం కట్టాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. శ్రీకాకుళం 28వ డివిజన్‌లో ఇన్‌చార్జి మండవల్లి రవి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. తూర్పుకాపు, కళింగ వైశ్య కార్పొరేషన్ల చైర్మన్లు చైర్మన్ మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, నాయకులు పొన్నాడ రుషి, శిమ్మ రాజశేఖర్ పాల్గొన్నారు.

### ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి


పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేస్తున్న ధర్మాన సతీమణి గజలక్ష్మి

శ్రీకాకుళం రూరల్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావును గెలిపించాలని అతని సతీమణి గజలక్ష్మి కోరారు. ఆదివారం రాత్రి వప్పంగి గ్రామంలో ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు క్రిష్ణ, చల్లా రవికుమార్, రుప్ప అప్పలసూరి, ఎచ్చెర్ల శ్రీధర్ ఉన్నారు.

## నవరత్నాలతో ప్రతిఇంటా లబ్ధి

గార: గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల పథకాలతో ప్రతిఇంటా సంక్షేమ లబ్ధి చేకూరిందని, ఇటువంటి ప్రభుత్వాన్ని మరలా తీసుకువచ్చేలా మీరంతా మద్దతు తెలపాలని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. కొమరవానిపేట పంచాయతీలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీఎం అయిన వెంటనే అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలను జగన్ అమలు చేశారన్నారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు హయాంలోనే కొమరవానిపేటకు బీటీ రోడ్డు, తాగునీటి సదుపాయం, కాలనీలు, తుఫాన్ షెల్టరు వంటివి నిర్మాణం జరిగాయన్నారు. మత్స్యకారులకు వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీపీ గొండు రఘురామ్, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు కోనాడ నర్సింగరావు, సర్పంచ్ వారాధి రవికుమార్, కొమర దత్తాత్రేయ, పార్టీ కన్వీనర్ పీస గోపి, శ్రీహరిరావు, ముంజేటి కృష్ణమూర్తి, యాళ్ల నారాయణమూర్తి, చీకటి దానయ్య ఉన్నారు.


గార: ప్రచారంలో రామ్‌మనోహర్‌నాయుడు తదితరులు

## వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక


రణస్థలం: పార్టీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


ఎచ్చెర్ల: వైఎస్సార్‌సీపీలో చేరిన బొంతుపేట గ్రామస్తులు

రణస్థలం: మండలంలోని తిరుపతిపాలెం పంచాయతీ నుంచి 20 టీడీపీ, బీజేపీ కుటుంబాలు వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తిరుపతిపాలెం పార్టీ నాయకులు వాళ్లె హరిబాబు అధ్వర్యంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దుప్పాడ సూర్యనారయణ (సూరప్పడు), నేతల యరకయ్య, పోతయ్య, కొంచాడ రమణ, ఆకుల అప్పలనాయుడు, నొగట్ల అప్పలనాయుడు, ఆకుల ఈశ్వరరావు, ఆకుల సూర్యనారాయణ, ఆకుల రమణ, పచ్చిపాల కన్నయ్య, దుప్పాడ యల్లయ్య తదితరులు ఉన్నారు.

ఎచ్చెర్ల: లావేరు మండలం బుడుమూరు పంచాయతీ బొంతుపేట గ్రామానికి చెందిన వార్డు మెంబరు జగిలింకి శోభన్‌బాబు, పేరిశెట్టి నర్సింహమూర్తి, కప్పు శేషయ్యతోపాటు 30 కుటుంబాలకు చెందినవారు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతం నాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జ్ మీసాల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు సూర్యానారాయణ, గొర్లె సూర్యప్రకాశ్ పార్టీలోకి ఆహ్వానించారు. పెదనాయిని చిట్టిబాబు, బొడ్డ రవిబాబు, రాష్ట్ర అర్బన్ డవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళి

రణస్థలం: అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా అమరవీరుల సేవలను ప్రతిఏటా స్మరించుకుంటున్నామని రణస్థలం అగ్నిమాపకశాఖాధికారి పైల అశోక్ తెలిపారు. రణస్థలం అగ్నిమాపక కేంద్రంలో దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన అగ్నిమాపక అమర వీరులకు ఘన నివాళి అర్పించారు. ఈ నెల 15న రామాంజనేయ థియేటర్, 16న పైడిభీమవరం హైస్కూల్, 17న లక్ష్మీనగర్‌లోని బహుళ అంతస్తుల్లో, 18న పైడిభీమవరంలోని పలు పరిశ్రమల్లో, 19న రణస్థలం సామాజిక ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. స్టేషన్ ఫైర్ సిబ్బంది ఉన్నారు.


అమరవీరుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

## అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ పాలన

● మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలో 28వ డివిజన్‌లో ఇన్‌చార్జి మండవల్లి రవి ఆధ్వర్యంలో బలిజిపల్లివారి వీధి వద్ద అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. భారత దేశ రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తయినా చెక్కు చెదరలేదన్నారు. మన రాజ్యాంగం అనేక దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ ఐదేళ్లలో అంబేడ్కర్ ఆశయ సాధనకనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిందన్నారు. ఈ విషయాన్ని సుదీర్ఘ కాలం శాసన సభ్యునిగా అలానే ప్రభుత్వంలో వివిధ హోదాలలో బాధ్యతలు నిర్వర్తించిన వ్యక్తిగా ఘంటాపథంగా చెప్పగలనన్నారు కార్యక్రమంలో తూర్పుకాపు, కళింగవైశ్య కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి, శిమ్మ రాజశేఖర్, అంధవరపు సంతోష్, ఊన్న నాగరాజు, వైశ్యరాజు మోహన్, సిరాజుద్దిన్, సుంకరి కృష్ణ, డాక్టర్ శ్రీనివాసపట్నాయక్, ఎన్ని ధనుంజయరావు, వరుదు విజయ్, అలపాన త్రినాథరెడ్డి, పి.సుగుణారెడ్డి, వానపల్లి రమేష్ పాల్గొన్నారు.


అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

## సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడిని అన్నివర్గాలువారు ముక్తకంఠంతో ఖండించారు. దాడి హేయమైన చర్యని.. బాధ్యులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### పిరికిపంద చర్యలు మానుకోవాలి



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం పేరుతో నిర్వహిస్తున్న బస్సు యాత్రకు వస్తున్న విశేష ప్రజాదారణ చూసి ఓర్వలేని టీడీపీ కూటమి దాడులకు తెగబడుతుంది. ఇలాంటి పిరికిపందల చర్యలు మానుకోవాలి. దమ్ముంటే ఎన్నికల కురుక్షేత్రంలో ప్రజల్ని గెలుచుకోవాలే తప్పా ఇటువంటి దాడులు సరికాదు

–మామిడి శ్రీకాంత్, తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్

### కఠిన చర్యలు తీసుకోవాలి



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేశారు. అలాంటి నాయకుడిపై దాడి చేయడం దారుణం. దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమగ్ర విచారణ జరిపి దోషులను ప్రజల ముందు నిలబెట్టాలి.

–డీపీ దేవ్, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్

### రాజకీయకంగా ఎదుర్కోలేకే దాడి



రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేకే జగన్‌పై దాడికి తెగబడ్డారు. తుంటరి బుద్ధితో టీడీపీ నేతలు చేసిన దుర్మార్గపనే ఇది. జగన్ విజయాన్ని ఎవరూ ఆపలేరు.

– ఎం.వి.స్వరూప్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు

### హింసాధోరణి తగదు



జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య. ప్రజాదారణను చూసి ఓర్వలేని తనంతో ఇటువంటి దాడులు చేసినా అధికారాన్ని పొందలేరన్న విషయం గుర్తు పెట్టుకోవాలి. హింస ద్వారా రాజ్యాధికారం పొందడం సాధ్యకాదు. టీడీపీ నేతలు ఎన్ని కుయుక్తులు చేసినా అంతిమ విజయం జగన్‌దే.

– పిట్ట దామోదర్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### చంద్రబాబుకు భయం



జగన్‌కు వస్తున్న ప్రజాదారణతో చంద్రబాబుకు భయం పట్టుకుంది. ఆయనపై దాడి చేయడం హేయమైన చర్య. సిద్ధం సభలకు స్వచ్ఛందంగా ప్రజలు వస్తుండడంతో కూటమికి భయం పట్టుకుంది. దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

–గొండు రఘురామ్, ఎంపీపీ, గార